క్లుప్తంగా

గుడిసెల తొలగింపు

గూడూరు: మండలంలోని నాయకపల్లిలో సర్వే నంబర్ 15లో 4 ఎకరాల విస్తీర్ణంలో కొంతమంది గ్రామానికి చెందిన నిరుపేదలు ఇళ్లు నిర్మించుకోవడానికి గుడిసెలు వేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ అశోక్‌కుమార్ సోమవారం వెళ్లి ప్రభుత్వ స్థలంలో ఇష్టారాజ్యంగా ఆక్రమించుకోరాదన్నారు. అక్కడ గుడిసెలు వేసిన కొందరు నిరుపేదలు ఈ స్థలంలో ఇండ్లు నిర్మించుకోవడానికి మాకు గత ప్రభుత్వం పట్టా ఇచ్చిందని చూపారు. కర్రలను తొలగించిన తహసీల్దార్ వారం రోజుల్లో ఎమ్మెల్యే ఆదేశానుసారం ఈ స్థలం విషయం పరిష్కరిస్తామన్నట్లు వారు తెలిపారు.

అవార్డుల అందజేత



మహబూబాబాద్: స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం ఇండియన్ స్వచ్ఛతా లీగ్ సీజన్2లో భాగంగా నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న వారికి అవార్డులను అందజేశారు. చెత్త నుంచి నూతన ఆవిష్కరణలు తయారు చేసిన వారికి చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి ప్రశంసాపత్రాలను అందించారు. కార్యక్రమంలో కమిషనర్ టి.ప్రసన్నరాణి, కౌన్సిలర్ మార్నేని శ్రీదేవి, సానిటరి ఇన్స్‌పెక్టర్ డి.శ్రీహరి పర్యావరణ అధికారి క్రాంతి పాల్గొన్నారు.

6న బైక్ ర్యాలీ

నెహ్రూసెంటర్ : ఏజెన్సీ ప్రాంతాల్లో వందశాతం రిజర్వేషన్ ప్రకారం ఆదివాసీలకే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ధనసరి రాజేష్ అన్నారు. సంఘ సమావేశం జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఓ నంబర్ 3కు చట్టబద్ధత కల్పించాలని ఈ నెల 6న కొత్తగూడ నుంచి బయ్యారం వరకు నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాటి సుధాకర్, జిల్లా కార్యదర్శి మంకిడి సురేష్, దారం నరేష్, వర్ష ప్రకాశ్, తాటి ప్రవీణ్, ఇరప రాజేష్, సోలం శ్రావణ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి

మరిపెడ రూరల్: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని రేఖ్యతండ, రూప్‌సింగ్, తాళ్లఊకల్ తదితర గ్రామాల్లో సీడీఎఫ్, ఎస్‌డీఎఫ్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సుమారు రూ. 40 లక్షల నిధుల ద్వారా చేపట్టిన సీసీ రోడ్డు, అంతర్గత రోడ్ల పనులను ఆయన సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో చింతలగడ్డతండ సర్పంచ్ గుగులోతు పాకనాయక్,ఉపసర్పంచులు రామలింగయ్య, బద్రు, రాజు, రెడ్డి, రమేష్, రాములు, మల్సూర్, రవి పాల్గొన్నారు.

రేపు శంకుస్థాపనలు


కురవి: ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌తోనే కురవి, సీరోలు మండలాలు అభివృద్ధి చెందుతాయని టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోట లాలయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ బజ్జూరి ఉమాపిచ్చిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని అయ్యగారిపల్లిలో సమావేశం నిర్వహించారు. ఈనెల 4న కురవి, సీరోలు మండలాల్లోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే రెడ్యానాయక్ చేతులమీదుగా రూ.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రవినాయక్, రాజు నాయక్,నర్సింహారావు, విజయ్, శ్రీనివాస్, వీరన్న పాల్గొన్నారు.

అవార్డు ప్రదానం



మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు ముడుంబై లక్ష్మీనారాయణచార్యులు జ్యోతిష్యరత్న అవార్డు పురస్కార ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన విశ్వజ్యోతి జ్యోతిష్య విజ్ఞానసంస్థ ఆధ్వర్యంలో హనుమకొండలోని హోటల్ సమావేశ మందిరంలో ఆదివారం రాత్రి జ్యోతిష్య సదస్సు నిర్వహించారు. ఇందులో జ్యోతిష్య ప్రముఖులు పుచ్చ శ్రీనివాసరావు, గొడవర్తి సంపత్ కుమార్, అప్పలాచార్యులు, పాలపర్తి శ్రీకాంత్ శర్మ, లక్కావజ్ఝల విజయసుబ్రహ్మణ్య సిద్ధాంతి తదితరులు ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలి



గార్ల: మధ్యాహ్న భోజనం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలో వర్కర్లు రాస్తారోకో నిర్వహించారు. ధర్నానుద్దేశించి సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో వర్కర్లు పద్మ, విజయలక్ష్మి, మల్లేశ్వరి, రేణుక, రమాదేవి, జయమ్మ, పార్వతి, సావిత్రమ్మ పాల్గొన్నారు.

పెద్దవంగర : చిట్యాలలో



మహబూబాబాద్ రూరల్ : ఆమనగల్‌లో..



కేసముద్రంలో..



మహబూబాబాద్ అర్బన్ : గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బిందు



బయ్యారంలో..



మహాత్మాగాంధీ ఆశయాలు కొనసాగిద్దాం

దేశ స్వాతంత్ర్యంలో కీలక భూమిక పోషించిన మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్, బీఆర్‌ఎస్, యువజన సంఘాల నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు వేర్వేరుగా నిర్వహించారు. మహాత్మగాంధీ విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాపూజీ అడుగు జాడల్లో నడవడమే మనం మహాత్మునికిచ్చే ఘనమైన నివాళి అని కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ : గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న చైర్మన్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి



గూడూరు : గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు



గంగారం : కోమట్లగూడెంలో..



మరిపెడ : మున్సిపల్ కార్యాలయంలో..



కురవి : గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తూ..



మరిపెడ రూరల్ : బాల్యతండాలో..



గార్లలో..



దోర్నకల్‌లో..



చిన్నగూడూరులో..



నెల్లికుదురు: మదనతుర్తిలో..



కొత్తగూడలో..



నెహ్రూసెంటర్‌లో..



మహబూబాబాద్ రూరల్ : యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ..



దంతాలపల్లి : నివాళులర్పిస్తున్న ఎంపీపీ ఉమా

దళితుల హక్కులకు కేవీపీఎస్ పోరాటం



కేవీపీఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్

నెహ్రూసెంటర్ : దళితుల హక్కులు, సంక్షేమం కోసం కుల వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) పోరాటాలు నిర్వహిస్తుందని సంఘం రాష్ట్ర నాయకులు సాదుల శ్రీనివాస్ అన్నారు. కేవీపీఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో సంఘం జెండాను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ 10 ఏళ్లలో పాలకులు అనేక వాగ్దానాలు ఇచ్చి మర్చిపోయారని, దళితుల సంక్షేమం కోసం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ వారి సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంమూర్తి, సంఘం జిల్లా అధ్యక్షుడు యనమాల కిరణ్ కుమార్, సీపీఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్, మందుల మహేందర్, చీపిరి యాకయ్య, నూనె శ్రీనివాస్, అల్వాల ఆనంద్, సోమారపు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

'గణపతికి లక్షగరిక అర్చన' పూజ

మహబూబాబాద్ రూరల్: కలికాలంలో కలిదోష నివారణార్థం, లోక కల్యాణం కోసం పట్టణానికి చెందిన శ్రీ మహాలక్ష్మి గణపతి సేవా ట్రస్టు సభ్యులు శ్రీరంగం రాధిక, ఎస్‌వీ నాగేశ్వర్‌రావు, సోమ విశ్వనాథం, సోమ రజిత, శ్రీనివాస్, శ్రీరంగం రాజేశ్వరి, రామారావు, సోమ సింధు, రాంబాబు, సూర్యాపేట వాస్తవ్యులు దేవరశెట్టి ప్రభాకర్‌రావు, సుగుణ ఆధ్వర్యంలో గణపతికి లక్ష గరిక అర్చన పూజా కార్యక్రమాన్ని సోమవారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో జరిగిన ఈ పూజా వేడుకల్లో బ్రహ్మశ్రీ తాటిపాముల నర్సింహమూర్తి, అర్చకులు రాధాకృష్ణమూర్తి, ఎంవీ.కృష్ణప్రసాద్, తాటిపాముల దుర్గాప్రసాద్, హరి మురళికృష్ణ, మారేపల్లి కౌశిక్‌శర్మ, హైదరాబాద్‌కు చెందిన ఉమామహేశ్వరశర్మ, చంటి, ప్రసాద్ పర్యవేక్షణలో భక్తులు పూజలు నిర్వహించారు. యజ్ఞం, పూజల అనంతరం భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.



లక్షగరిక అర్చన పూజ చేస్తున్న నిర్వాహకులు

'పార్టీ వర్గపోరుకు తెరలేపడం సరికాదు'

నెల్లికుదురు : కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్ గ్రామాల్లో వర్గ పోరుకు తెరలేపడం పార్టీకి సరికాదని, మండల అధ్యక్ష పదవిని అడ్డదారిలో పొందడమే కాకుండా గ్రామాల్లో తన ఇష్టం వచ్చినట్లు కమిటీలు ప్రకటించడంపై ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జెల్ల యాకయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో సోమవారం కార్యకర్తలతో కలసి ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లిలో కాంగ్రెస్ కార్యకర్తలను అందరిని పిలువకుండానే నూతన గ్రామ కమిటీని వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో పాత గ్రామ కమిటీని కొనసాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పెరుమాండ్ల మల్లేశం, రాము, శ్రీనివాస్, సతీష్, ప్రదీప్, ఉప్పలయ్య, వీర వెంకులు పాల్గొన్నారు.

మదర్‌థెరిసా పురస్కారం

మహబూబాబాద్ అర్బన్: హైదరాబాద్ నాంపల్లి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలంలో గాంధీ జయంతి సందర్భంగా శిఖరం ఆర్ట్ థియేటర్స్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి ఏపీ పూర్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే రుద్రరాజు పద్మరాజు మక్కల నాగలక్ష్మికి మదర్ థెరిసా సేవా పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి వ్యవస్థాపకులు హైమావతి, కార్యదర్శి కృష్ణ , పాల్గొన్నారు.

మీడియా రక్షణ చట్టాన్ని అమలుచేయాలి



కురవి : గాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు



కేసముద్రంలో..



గార్లలో..

కురవి/కేసముద్రం/గార్ల: దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా దాడుల నివారణ కమిటీ కో–కన్వీనర్ బేతమల్ల సహదేవ్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం గాంధీ విగ్రహాల్ వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీడియా కమీషన్ ఏర్పాటు చేయాలని, సొంత ఇంటి స్థలాలతో పాటు పక్కా గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గుంటి సురేష్, తేజావత్ ప్రమోద్‌నాయక్, అనుగోజు పూర్ణచందర్, వీరన్న, రాజు, బాలునాయక్, చల్లా వేణు, తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండి సంపత్‌కుమార్ అన్నారు. కేసముద్రంలో జరిగిన కార్యక్రమంలో రాజేశ్వర్‌రావు, మధు, శ్రీనివాస్, పిన్నిరాము, రాములు, కాశీనాథ్, బనిషెట్టి వెంకటేష్, రేవంత్, జగన్, ఉప్పలయ్య, పీసీసీ సభ్యులు దస్రూనాయక్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు. గార్లలో జరిగిన కార్యక్రమంలో రావూరి ప్రశాంత్, తోడేటి రాము, నేలం శ్రీనివాస్, తాళ్లూరి కొండల్‌రావు, రూపన్ శంకర్, ఎండి జాన్‌ఖాన్, సతీష్, కృష్ణకుమార్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బీజేపీ బలోపేతానికి కృషి

కురవి: డోర్నకల్ నియోజకవర్గంలో బీజేపీ బలోపేతానికి కృషి చేసి కాషాయం జెండాను ఎగురవేయాలని బీజేపీ నాయకుడు డాక్టర్ నెహ్రునాయక్ అన్నారు. సోమవారం సీరోలులో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నానన్నారు.

ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



దోర్నకల్: మండలంలోని పెరుమాళ్లసంకీసలోని పురాతన శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పూజలు నిర్వహించారు. ఆలయంలో రూ.50 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. వైస్ ఎంపీపీ తుమ్మ వెంకటరెడ్డి, జెడ్పీటీసీ కమల, మన్నెగూడెం సర్పంచ్ కొండపల్లి రాధిక తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న వారికే పదోన్నతులు కల్పించాలి

మహబూబాబాద్ అర్బన్ : టెట్ అర్హత ఉన్న వారికే పదోన్నతులు కల్పించాలని టెట్ క్వాలిఫైడ్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు ప్రవీణ్ కుమార్, నాగముని అన్నారు. డీఈఓ కార్యాలయంలో టెట్ క్వాలిఫై టీచర్ల అసోసియేషన్ సభ్యులు డీఈఓ రామారావుకు వినతిపత్రం అందజేశారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

చిన్నగూడూరు : నాణ్యమైన వస్తువులను ఉపయోగించి, మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంపీపీ వల్లూరి పద్మ సిబ్బందికి సూచించారు. కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆమె సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంచిగా చదువుకుని భవిష్యత్‌లో రాణించాలని సూచించారు.

ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

నెల్లికుదురు : అంగన్‌వాడీ టీచర్ల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని విడనాడి సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు అజయ్ సారథి డిమాండ్ చేశారు. 22 రోజులుగా చేపడుతున్న నిరవధిక సమ్మెకు సోమవారం సంఘీభావం తెలిపి మాట్లాడారు.

సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని యూనియన్ల ఆధ్వర్యంలో స్థానిక గాంధీ పార్క్‌లోని గాంధీ విగ్రహానికి పూల మాల వేసి అనంతరం తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించాలని వినతి పత్రం సమర్పించారు. శ్రావణ్, నాగన్న, బిందు, ఎల్లారీశ్వరి పాల్గొన్నారు.

ఉగ్గంపల్లిలో 'ఆయుష్మాన్‌భవ'

చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లిలో ఆయుష్మాన్ భవ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్యాధికారి కరుణాకర్ గ్రామసభ నిర్వహించి, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

అర్హులకు 'గృహలక్ష్మి' మంజూరు చేయాలి

గార్ల: మండలంలో అర్హులందరికీ గృహలక్ష్మి పథకం మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పినిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల నాయకులు వంగూరి పెద్దవెంకటేశ్వర్లు మాట్లాడారు. ధర్నా అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు.

పెద్దముప్పారాన్ని మండలం చేయాలి

దంతాలపల్లి: మండలంలోని పెద్దముప్పారం గ్రామాన్ని మండలం చేయాలని సోమవారం గ్రామ ప్రజలు స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. నిరసనకు జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ మహిళా కన్వీనర్ గుగులోత్ పార్వతి రమేష్‌నాయక్ మద్దతు తెలిపారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

నెహ్రూసెంటర్ : ఉద్యోగాలను కల్పించకుండా హామీలను ఇస్తూ నిరుద్యోగులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నారని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర నాయకుడు పైండ్ల యాకయ్య అన్నారు. పీవైఎల్ 8వ రాష్ట్ర మహాసభల ఆహ్వాన కమిటీ సమావేశం సోమవారం సంఘ కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా కేంద్రంలో ఈనెల 12, 13వ తేదీల్లో పీవైఎల్ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు.

లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి

దంతాలపల్లి: మండలకేంద్రంలో డాక్టర్ ఏపీజె అబ్దుల్ కలామ్ అకాడమీ, శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో అంబేడ్కర్ కూడలిలో మహత్మగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు.ఎస్సై రమేష్‌బాబు వారిచిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలి

నెహ్రూసెంటర్ : మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని ఏఐఎఫ్‌డబ్ల్యూ జిల్లా కార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

విద్యార్థినులతో ర్యాలీ, మానవహారం

మరిపెడ: కంపోస్ట్ చేయటం, ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని విద్యార్థినులతో ర్యాలీ, మానవహారం నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతా హీ సేవలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్గిల్‌సెంటర్‌లో ఎంజేపీ విద్యార్థులతో మానవహారం నిర్వహించారు.

గూడూరు: స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట సోమవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మేరా దేశ్, మేరా మిట్టి కార్యక్రమాన్ని సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక మట్టి కుండలో మనిషికి కొంత మట్టిని వేసి నింపారు. ఆ మట్టి కుండను పీఎం నరేంద్రమోదీ చూపిన విధంగా జిల్లా కార్యాలయానికి పంపిస్తామన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

దంతాలపల్లి: మండల కేంద్రంలో సోమవారం అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టుకున్న సంఘటన చోటు చేసుకుంది. మండలం తూర్పు తండా గ్రామపంచాయతీలో ప్రభుత్వం పంపిణీ చేస్తున్న 30 క్వింటాల బియ్యం అక్రమంగా రవాణ చేస్తున్నారనే పక్కా సమాచారం మేరకు తనిఖీ నిర్వహిస్తుండగా బియ్యంతో ఉన్న వాహనం పట్టుపడ్డాయి అన్నారు. పట్టుబడిన వారిని విచారించగా కొడకండ్లకు చెందిన ఇద్దరు, బొమ్మల రామవరం గ్రామానికి చెందిన ముగ్గురు, దంతాలపల్లికి చెందిన ఇద్దరు వ్యక్తులుగా గుర్తించామని ఎస్సై రమేశ్ బాబు తెలిపారు. దాడుల్లో ఏఎస్ఐ తారాచంద్, హెడ్‌కానిస్టేబుల్ ప్రకాష్‌రెడ్డి, జన్నయ్య, యాకయ్య పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

బయ్యారం: స్థానిక పంచాయతీలోని ముస్తాఫానగర్‌లో రూ.10 లక్షల మండల పరిషత్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం వైస్ ఎంపీపీ గణేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోటమ్మ, ఎంపీటీసీ శైలజ, ఉప సర్పంచ్ కవిత పాల్గొన్నారు.

సిమెంట్ బెంచీల వితరణ

మరిపెడ : మరిపెడకు చెందిన పూర్వ విద్యార్థులు పది సిమెంట్ బెంచీలను బహూకరించారు. శ్రీరాఘవ విద్యానికేతన్‌లో 1996–97 సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులు రాజీవ్‌గాంధీ సెంటర్‌లో సిమెంట్ బెంచీలను వితరణ చేశారు.

ఉరివేసుకుని యువకుడి మృతి

మహబూబాబాద్ రూరల్ : ఉరివేసుకుని యువకుడు మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రంలోని చిట్యాల గోపయ్యనగర్ కాలనీలో సోమవారం చోటు చేసుకుంది. టౌన్ సీఐ వై.సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. చిట్యాల గోపయ్యనగర్ కాలనీకి చెందిన బంటు ప్రశాంత్ (25)కు భార్య శిరీషతో కుటుంబ తగాదాలు జరుగగా నాలుగు నెలల క్రితం పెద్దమనుషుల సమక్షంలో విడాకులయ్యాయి. అప్పటి నుంచి అతడు మనస్థాపానికి గురై ఆదివారం రాత్రి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం ఉదయం ప్రశాంత్ తల్లి సావిత్రి వచ్చి చూసేసరికి మృతి చెంది కనిపించాడు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి..

కేసముద్రం: రైలులో నుంచి జారిపడి ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన కేసముద్రం–తాళ్లపూసపల్లి రైల్వేస్టేషన్ మధ్య సోమవారం చోటుచేసుకుంది. రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ..బీహార్‌కి (అకంబా గ్రామం) చెందిన పరంహన్స్‌రాయ్(53) గయా నుంచి చెన్నయ్‌కి వెళ్లేందుకు, చెన్నయ్ ఎక్స్‌ప్రెస్‌లో ఎక్కాడు. కేసముద్రం- తాళ్లపూసపల్లి రైల్వేస్టేషన్ మధ్య డౌన్‌లైన్‌లో 430/18–20 కిలోమీటర్ వద్ద అతడు ప్రమాదవశాత్తు ఫుట్‌డోర్ నుంచి జారిపడ్డాడు. దీంతో అతడికి తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు రైల్వేఅధికారులు తెలిపారు.

వృద్ధుడికి గాయాలు

కేసముద్రం: కోతుల దాడిలో ఓ వృద్ధుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని కల్వలలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పెద్దారపు ఉప్పలయ్య నడుచుకుంటూ వెళ్తుండగా, పాత గ్రామపంచాయతీ సమీపంలో ఒక్కసారిగా కోతులు వచ్చి అతడిపై దాడిచేశాయి.

కేసు నమోదు

దంతాలపల్లి: వ్యక్తి తప్పిపోయాడని కేసు నమోదు చేసిన సంఘటన మండలకేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. మండలంలోని పెద్దముప్పారం చెందిన ఉత్తమ్ భిక్షం (37) సెప్టెంబర్ 22న రోజు మాదిరిగానే కూలీ పనులకు వెళ్లి తిరిగి రాలేదు. బంధువులను అడిగినా ఆచూకీ తెలియలేదు. తల్లి ముత్తమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.

ఆలయంపై పిడుగుపాటు

బయ్యారం: మండల కేంద్రంలోని రంగాపురం ముత్యాలమ్మతల్లి ఆలయంపై ఆదివారం రాత్రి పిడుగుపడింది. భారీ శబ్దంతో పడిన పిడుగుతో ఆలయం పైభాగం స్వల్పంగా దెబ్బతినగా గర్భగుడిలోని గోడ ఉన్న టైల్స్ కిందపడిపోయాయి.

గేదెల అపహరణ

కురవి: సీరోలు మండలం కొత్తూరు(సీ)లో ఆదివారం రాత్రి ఆరు గేదెలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు రైతు వీరిశెట్టి వెంకటయ్య పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశాడు. రూ.3 లక్షలతో కొనుగోలు చేసినట్లు తెలిపారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

మహబూబాబాద్ రూరల్ : బాల్య వివాహాలు వద్దంటూ కైలాష్ సత్యవతి చిల్డ్రన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షేర్ స్వచ్ఛంద సంస్థ సోమవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేసింది. మండలంలోని రెడ్యాలలో జరిగిన కళాజాతలో కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు బాల్య వివాహాలు జరపడం వల్ల జరిగే నష్టాల గురించి పాటల రూపంలో ప్రజలకు వివరించారు. సమస్యలు ఉంటే ప్రజలు, స్వచ్ఛందంగా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, 100 ఫిర్యాదు చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీలత, బొలగాని హిమబిందు, సఖి, కళాజాతర బృందం, తదితరులు పాల్గొన్నారు.